ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 06 నవంబరు , 2025 | పేజీలు : 06





వివరాలు మెయిన్‌లో

సిపిఐ 100 సంవత్సరాల ముగింపు బహిరంగ సభను జయప్రదం చేయండి

# సిపిఐ శతాబ్ది ఉత్సవసభ చారిత్రకఘట్టం

## డిసెంబర్ 26న ఖమ్మంలో సిపిఐ శతాబ్ది బహిరంగ సభను జయప్రదం చేయాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




**ప్రజాపక్షం/నల్లగొండ(నకేరేకల్):** ఖమ్మం జిల్లాలో డిసెంబర్ 26న జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)శాతాబ్ది ఉత్సవ ముగింపు బహిరంగ సభ ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుందని ఇందుకోసం ప్రతి కార్యకర్త నడుం బిగించాలని ఖమ్మంకు తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు.సిపిఐ నకేరేకల్ నియోజకవర్గ కార్యవర్గ సమావేశం స్థానిక గుడిపాటి పంక్షన్ హాల్‌లో బుధవారం జరిగింది.సమావేశానికి ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.సిపిఐ100 సంవత్సరాల ప్రస్థానంలో అనేక పోరాటాలు,ఉద్యమాలు నిర్మించిందని, దేశ స్వతంత్ర పోరాటంలో అగ్ర భాగం నిలిచిందని,తెలంగాణ సాయుధ పోరాటం నడిపి రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదే అన్నారు. రాష్ట్రంలో మొంథా తుఫాన్ ప్రభావంతో ఆరుగాలం శ్రమించి పండించిన పత్తి,వరి పంటలు చేతికొచ్చే సమయంలో తుఫాన్ తో పూర్తిగా నీటిలో మునిగిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు.తడిసినటువంటి వరి ధాన్యం,పత్తిని ఎలాంటి షరతులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతుధరతోనే యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలని అధికారులను కోరారు.కపాస్ కిసాన్ యాప్‌లో ఎకరాకు ఏడు క్వింటాల పరిమితి కేవలం మధ్య దళారులకు లాభం చేకూర్చేందుకే కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. నల్లగొండ జిల్లాలో నల్లరేగడి భూములు ఏక్కవగా ఉనందున్న రైతులు వరి పంట తరువాత పత్తిపంట సాగునే చేస్తారుఅని దిగుబడి కూడ ఎకరానికి సూమరు 12 నుంచి 15క్వింటాలకు పైగానే దిగుబడి వస్తున్న విషయాన్ని సిసిఐ అధికారులు గుర్తించాలని తెలిపారు.ఇప్పటికైన ఏడు క్వింటాల పరిమితిని ఎత్తివేసి యధావిధిగా12 క్వింటాలు పత్తిని దిగుమతి చేసుకునేలా నిబంధనలు సడలించాలన్నారు. 8 నుంచి12 శాతం ఉన్న నిబంధనను ఎత్తివేసి 20 శాతం వరకు పెంచాలన్నారు.నియోజకవర్గంలోని బి వెల్లంల,ఐటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పూర్తి చేయడానికి నిధులు కేటాయించి త్వరితరగతిన పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశానికి గౌని లక్ష్మీనర్సయ్య అధ్యక్షత వహించగా జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్,గీత పనివారాల సంఘం జిల్లా కార్యదర్శి బోడిగె సైదులు,శాంతి జిల్లా కార్యదర్శి జిల్లా యాదయ్య,సిపిఐ నార్కట్ పల్లి మండల కార్యదర్శి పెండల శంకర్, చిట్యాల మం డల కార్యదర్శి, ఎండి అక్బర్, నకేరేకల్ పట్టణ కార్యదర్శి పాల్వాయి విద్యాసాగర్,జిల్లా సత్యం,వెంపటి శ్రీనివాస్, ఎస్‌కె షరీఫ్, తీగల మల్లా రెడ్డి,బోడ మలేష్,జె జంగయ్య, వంగల నాగయ్య,అలకుంట్ల నర్సింహా, దుబ్బ నర్సింహా పాల్గొన్నారు.

# శివోహం...

## శివనామ స్మరణతో మారుమ్రోగిన శివాలయాలు

## దేవాలయాలకు పోటెత్తిన భక్తులు

## దేవాలయాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు







**ప్రజాపక్షం/సూర్యాపేట :** కార్తీక పౌర్ణమి సందర్భంగా శివనామస్మరణతో బుధవారం జిల్లాలోని శివాలయాలు మారుమ్రోగాయి. తెల్లవారుఝాము నుండే దేవాలయాలకు భక్తులు పోటెత్తారు. ఆయా దేవాలయాల సమీపంలోని కాల్వలు, నదుల్లో స్నానాలు ఆచరించి కార్తీక దీపాలను వెలిగించారు. దీంతో ఎక్కడ చేసిన ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. శివునికి పాలాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేసి భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన పిల్లలమర్రిలోని ఎరుకేశ్వర, చెన్నకేశ్వర ఆలయాలతో పాటు, జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో ఉన్న శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయానికి, తహశీల్దార్ కార్యాలయ ఎదురుగా గల శివాలయం, ఇందిరమ్మ కాలనీ సమీపంలోని శివాలయం, పెన్‌పహాడ్ మండలంలోని అన్నారం గ్రామంలో వెలిసిన శివాలయం, నేరేడుచర్ల మండలం సోమారం గ్రామంలోని సోమప్ప, మఠంపల్లి మండలంలోని మట్టపల్లి శ్రీలక్ష్మి నృసింహ స్వామి దేవాలయం, మేళ్ళచెర్వు మండల కేంద్రంలోని శివాలయాలకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. పలు దేవాలయాలలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లా ఎస్‌పి కె నరసింహ పర్యవేక్షణలో ఆయా పట్టణ, మండలాలలోని దేవాలయాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తును నిర్వహించారు. కార్తీక శోభ ఉట్టి పడేలా ఆయా దేవాలయాలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని పలు దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి అభిషేకాలు, కుంకుమార్చనలు,వ్రతాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. పానగల్ ఛాయా సోమేశ్వర ఆలయంలో భక్తులు తెల్లవారు జాము నుంచే ఆలయానికి చేరుకొని కోనేరులో స్నానాలు ఆచరించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దీపాలను వెలిగించి జ్యోతి ప్రజ్వలన చేశారు.



## కనీస వేతనాలు అందించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనం అందించాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ అన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో మౌలిక సదుపాయాల కల్పనలో గ్రామపంచాయతీ కార్మికులు కీలకంగా వ్యవహిస్తున్నారని, ప్రభుత్వం వారితో వెట్టిచాకిరి చేయిస్తున్నారే కాని వారికి కనీస సౌకర్యాలు, కనీస వేతనాలు అందించడంలో విఫలమయ్యారని అన్నారు. ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం అందించాలని డిమాండ్ చేశారు. మల్లు గౌతంరెడ్డి, జిల్లా సైదులు, బుచ్చయ్య, శ్రీనివాస్‌రెడ్డి, దుర్గయ్య, సైదులు, రవి, కోటయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు



**ప్రజాపక్షం/చిట్యాలః** తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నల్లగొండ జిల్లా చిట్యాల మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులుగా రుద్రారపు పెద్దులు, ఐత రాజు యాదయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన మండల మహాసభలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు చెరుకు పెద్దులు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే గౌరవ సలహాదారులుగా ఎద్దులపురి కృష్ణ, ఆనగంటి ముత్యాలు, గౌరవ అధ్యక్షులుగా దామనూరి కనకయ్య, కార్యవర్గ అధ్యక్షులుగా ఐత రాజు నర్సింహ్మా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గోలి మహేష్‌లతో పాటు మరో 15 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా గురునానక్ జయంతి

**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలో సిక్కు మత వ్యవస్థాపక గురువైన గురునానక్ దేవ్‌జి జయంతి వేడుకలను స్థానిక సిక్కు మతస్థులు బుధవారం ఘణంగా జరుపుకున్నారు. స్థానిక గురుద్వారాలో సిక్కులు ప్రత్యేక సామూహిక ప్రార్ధనలు జరిపారు. శబద్ బాణీ కీర్తనలు, భజనలతో గురునానక్‌కు పూజలు నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సంకీర్తనాచార్యులు రవిందర్‌సింగ్‌తో పాటు అతని బృందం యొక్క భజనలు భక్తులను ఆకట్టుకున్నాయి. సూర్యాపేట, భువనగరి తదితర ప్రాంతాల నుండి గురుద్వారకు భక్తులు చేరుకుని ప్రార్ధనలు గావించారు. ఈ సందర్భంగా సహభక్తి భోజనాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గురు ధర్మ ప్రచార పీఠం వ్యవస్థానక అధ్యక్షులు బహదూర్ సింగ్, ప్రేమ్‌సింగ్, సంత్‌సింగ్, అంగద్ సింగ్, పరమేశ్వరన్ సింగ్, జీవన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులు అపోహలు లేకుండా పశువులకు టీకాలు



**ప్రజాపక్షం/గుండాల;** రైతులు తమ పశువులకు ఎటువంటి అపోహలు లేకుండా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించాలని మండల పశువైద్యాధికారి డా. యాకుబ్ రైతులకు సూచించారు. బుధవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని తుర్కలషాపురం, వంగాల గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నుండి పశువులను రక్షించేందుకు ఇచ్చే ఈ గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. టీకాల వలన పశువులు ఆరోగ్యంగా ఉండడంతో పాటు, సంవృద్ధిగా పాలను ఉత్పత్తి చేస్తాయని తెలిపారు. సుమారు 496 పశువులకు టీకాలు వేయడం జరిగిందని, రైతులు ఈ టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వెటర్నరీ అసిస్టెంట్ రాజు,గోపాల మిత్రలు గోవింద్, కిష్టయ్య, శ్రీను, నరేష్, శేఖర్, సోమశేఖర్, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి పశుసంపదకు టీకాలు అందించాలి



**ప్రజాపక్షం/ కోదాడ :** కోదాడ ప్రాంతీయ పశువైద్యశాల పరిధిలోని పశుసంపదకు సకాలంలో గాలి కుంటు టీకాలను అందించాలని రాష్ట్ర గాలికుంటు వ్యాధి టీకాల పరిశీలకులు డా॥ కే.అనిల్‌కుమార్ అన్నారు. బుధవారం కోదాడ ప్రాంతీయ వైద్యశాల టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. పట్టణ పరిధిలోని 4000 వేల పశువులకు గాను 3,300 పశువులకు గాలికుంటు టీకాలు అందించడం అభినందనీయమని వైద్యులను, సిబ్బందిని అభినందిచారు. కోదాడ పరిధిలోని పశు, పక్ష్యాదుల వైద్య సేవలో ప్రాంతీయ అసిస్టెంట్ డైరెక్టర్ డా॥ పి.పెంటయ్య అందిస్తున్న సేవలను ఆయన అభినందించారు. అనంతగిరిమండల వైద్యులు డా॥ కొండేటి వీరారెడ్డి, డా॥సిరిపురపు సురేందర్, సిబ్బంది రాజు, చంద్రకళ, సాగర్‌లు పాల్గొన్నారు.

## గాంధీ సాగర్ చెరువుకు గండి

### మరమ్మతులు చేయించిన కొరటికల్ మాజీ సర్పంచ్



**ప్రజాపక్షం/మునుగోడు:** ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని సోలిపురం గ్రామ గాంధీ సాగర్ చెరువు పూర్తిగా నిండి అలుగు పోసే దశలో ఉన్నది. కట్ట మరమ్మతులు సరిగా లేకపోవడంతో కట్ట కింది భాగం నుండి గండిపడి వృధాగా నీళ్లు పోవడాని గమనించిన గ్రామస్తులు సంబంధిత ఐబి శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా తము వచ్చి చేసేలేదు గ్రామస్తులే మరుమతులు చేయించుకోవాలని నిర్లక్ష్యంగా మాట్లాడడంతో కొరటికల్ మాజీ సర్పంచ్ వల్లూరి లింగయ్య పద్మ స్పందించి తన సొంత ఖర్చులతో గండి పడిన కట్టకు గ్రామపంచాయతీ ట్రాక్టర్ల ద్వారా మొరం మట్టిని పోయించి గండిని పూర్తిగా పూడిచేసారు.గాంధీ సాగర్ చెరువు నిండితే కొరటికల్ భూములకు భూగర్భ జలాలు పెరుగుతాయని కొరటికల్ మాజీ సర్పంచ్ తెలిపారు.

## నీటిలో పడి వృద్ధుడు మృతి

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** పట్టణంలోని వడ్డేర కాలనీకి చెందిన వృద్ధుడు నీటిలో పడిపోయి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.పోలీస్‌లకు వృద్ధుడు నీటిలో మునిగినట్లు సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీయాగ విచారణలో మృతుడు వడ్డెర కాలానీకి చెందిన జాలా మల్లయ్య(70)గుర్తించిన్నట్లు తెలిపారు. ఇట్టివిషయాని మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందజేసి, మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఘటనపై కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కీతవారిగూడెం శివాలయంలో రద్దీ

**ప్రజాపక్షం/గరిడేపల్లి :** మండలంలోని కీతవారిగూడెం గ్రామంలోని శ్రీపార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి శివాలయం భక్తులతో పోటెత్తింది. తెల్లవారురుఝాము నుండే శివనామస్మరణతో భక్తులు పూజలు నిర్వహించారు. ఆలయానికి భక్తుల రాకతో పండుగ వాతావరణం సంతరించుకుంది. ఉదయం సుప్రభాత సేవ, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమపూజ, విశేష పుష్పాలంకరణ సేవ, వివిధ హారతులతో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటి అధ్యక్షులు జుట్టుకొండ చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి తోడుపునూరి కృష్ణమూర్తి, ఆలయకమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.





## యాక్టివా వాహనాన్ని తగలబెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ద్విచక్ర వాహనం యాక్టివా వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు తగలబెట్టిన సంఘటన బుధవారం తెల్లవారుజామున పోచంపల్లి మండలం జూలూరు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జూలూరు గ్రామ నివాసి దుర్గం మౌనిక అను ఆమె, తన యొక్క ఆక్టివా మంగళవారం రాత్రి 8:30 గంటల సమయంలో తన ఇంటి గేట్ ముందర పార్క్ చేసి రాత్రి పడుకొని, తెల్లవారు జమునా 05:30 గంటల సమయంలో నిద్ర లేచి చూసే సరికి, తన ఆక్టివా పూర్తిగా తగలబడి ఉన్నదని బాధితుడు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన హుజూర్‌నగర్ పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన రాచమళ్ళ కృష్ణ (40) వాటర్ ప్లాంట్‌లో ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. బుధవారం రోజులాగే పీర్ల కొట్టం బజార్‌లోని మిని వాటర్ ప్లాంట్‌లో మోటర్ ద్వారా నీటిని లోడ్ చేస్తుండగా విద్యుత్‌షాకు తగిలి పడిపోవడంతో, గమనించిన స్థానికులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన ఎద్దుల పూరి వెంకటరావు సతీమణి ఝాన్సీ అకాల మరణం చెందగా, మృతదేహనికి పూలమాలవేసి మండలం మాజీ జెడ్పిటిసి దూది మెట్ల సత్తయ్య యాదవ్ శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. శ్రద్ధాంజలి ఘటించిన వారిలో తెలుసూరి నరసింహ,మేడబోయిన రాంబాబు,జక్కల వెంకన్న,జాల శ్రీను,మట్టపల్లి మేఘనాదం,ముక్కెర మహేష్,ఏషబోయిన పవన్,ప్రజ్ఞాపురం కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆదుకోవాలి

**ప్రజాపక్షం/చండూరుః** వర్షాభావ ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి జిల్లా నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు కళ్లెం సురేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్ళి నష్టపోయిన పంటలను పరిశీలించాలని అన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరంకు 30వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తడిసిన వరి దాన్యాన్ని ఎలాంటి కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని వడ్లకు నల్లగింజ, తేమ ఉన్న కొనుగోలు చేయాలని మిల్లర్లకు సూచించారు. పత్తి రంగు మారిన మ్యాచర్ తో సంబంధం లేకుండా సిసిఐ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఎకరంకు 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయాలని లేకుంటే రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు.



## అన్నప్రసాద వితరణ

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులోని దుర్గానగర్‌లో కొలువుదీరిన శ్రీ ఆంజనేయస్వామి దుర్గామాత ఆలయంలో దుర్గామాత, శివదీక్ష, హనుమాన్ దీక్ష తీసుకున్న స్వాములందరికి మాజీ వార్డు సభ్యుడు వస్కుల శ్రీను లక్ష్మమ్మ దంపతులు అన్నప్రసాద వితరణ చేశారు. పురోహితులు బ్రహ్మశ్రీ విశాలాచార్యులు కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందజేశారు. అన్నప్రసాద వితరణ చేసిన ఆ దంపతులకు స్వాములు శాలువలతో సన్మానించి, ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో హనుమాన్, దుర్గామాత, శివదీక్ష స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

**ప్రజాపక్షం/మోటకొండూరు :** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని మోటకొండూరు యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జూకంటి మధు అన్నారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఆలేరు నియోజక వర్గంలో అత్యదికంగా సుమారు 50 వేల మోజారిటితో గేలిచి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటిన బిసి బిడ్డగా జనాభాలో ధమాషా ప్రకారం 40లక్షల జనాభ ఉన్న గొల్ల కురుమలకు మంత్రివర్గ విస్తరణలో సముచిత స్థానం కల్పించాలని కోరారు.

## కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు

**ప్రజాపక్షం/కోదాడ:** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధనాలపై సమరశీల పోరాటాలకు కార్మిక లోకం సిద్ధంగా ఉండాలని సిఐటియు జిల్లా నాయకులు కోటగిరి వెంకటనారాయణ అన్నారు. బుధవారం కోదాడ పట్టణ సిఐటియు కార్యలయంలో నిర్వహించిన 4వ పట్టణ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలోని కార్మిక వర్గన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌ల పార్లమెంటులో చట్టం చేసిందని, కార్మిక లోకాన్ని నిర్వీర్యం చేసే కోడ్‌లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మిక లోకం ఐక్య పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. చిత్తలూరి నాగేశ్వరావు అధ్యక్షత వహించిన ఈ సమావేంలో పట్టణ కన్వీనర్ ఎం.ముత్యాలు, కోటగిరి భాస్కర్, నారదాసు శ్రీనివాస్, ఎస్‌కె జానీ, శేషయ్య, రాముడు, రామారావు, వెంకటేశ్వర్లు, వీరయ్య కృష్ణ పాల్గొన్నారు.

## ఆలయాల్లో భక్తుల రద్దీ

**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండల కేంద్రంలోని శ్రీఉమామహేశ్వర, ఆంజనేయస్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు దేవాలయాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. మహిళలు ఒత్తులతో దీపారాధన చేసి తమ కుటుంబాలు బాగుండాలని కోరుకున్నారు.



# శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామికి చక్రతీర్థం గరుడ వాహన సేవ





**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం 8 గంటల నుండి ద్వార తోరణ, ధ్వజ కుంభ ఆరాధన, మూర్తి కుంభ ఆరాధన, చతుస్థానాచనా నిత్య హోమాలు ద్వారా తోరణా బలి ఉదయం 10 గంటలకు శ్రీ గరుడ వాహనం పై స్వామి వారిని మాడవీధులలో ఊరేగించారు. కళాకారుల నృత్య ప్రదర్శనలతో ఊరేగింపు చేసి అంగరంగ వైభవంగా చక్రతీర్థం చక్రస్నానము నివేదన తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించారు. శ్రీ కార కూచిపూడి అకాడమీ, శారద కూచిపూడి అకాడమీ హైదరాబాదు , నాసియా కూచిపూడి అకాడమీ నల్లగొండ కళాకారులచే కూచిపూడి నృత్య ప్రదర్శన, హుజూర్నగర్ రంగస్థల కళాకారులు సంక్షేమ సంఘం వారిచే జానపద నృత్యాలు భక్తి గీతాలు మోహిని భస్మాసుర నాటక ప్రదర్శన నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సత్యనారాయణ స్వామి వ్రతాలు వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించి వేల సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి సల్వాది మోహన్ బాబు తెలిపారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారిని భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి దర్శించుకున్నారు. దేవస్థాన కమిటీ ధర్మకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవాలయాల పవిత్రతను కాపాడటం ప్రభుత్వ బాధ్యత



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** దేవాలయాల పవిత్రతను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని మాజి ఎంపి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్ అన్నారు. బుధవారం బిజెపి ఆధ్వర్యంలో యాదగిరి గుట్ట పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం నుండి గుట్ట సింహద్వారం వరకు 11 జ్యోతులతో పాదయాత్ర నిర్వహించి అవినీతి పాలన నుండి నీది నువ్వే కాపాడుకోవాలి స్వామి అని వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి పవిత్ర యాదాద్రి ఆలయంలో ఇటీవల బయటపడుతున్న అవినీతి, అక్రమ వ్యవహారాలు భక్తుల హృదయాలను కలచివేస్తున్నాయన్నారు. దేవాలయ సంప్రదాయాలకు విరుద్ధంగా జరుగుతున్న ప్రక్రియలను అంగీకరించలేమని, ఈ అవకతవకలు వెంటనే నిలిపివేయాలని, ఆలయాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రం ఉపయోగించవద్దని ప్రభుత్వం , ఎండోమెంట్స్ శాఖను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్, మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు కాదురా అచ్చయ్య, చందా మహేందర్, యాదిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శిలు కమిటీ కారి కృష్ణ, కొక్కొండ లక్ష్మీ నారాయణ, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పక్కిర్ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## గౌడ సంఘం అధ్యక్షుడిగా పందుల యాదగిరి





**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గౌడ సంఘ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మొగుదాల సత్తయ్య గౌడ్, పాలకుర్ల యాదయ్య గౌడ్, బద్దం యాదయ్య గౌడ్, అధ్యక్షుడిగా పందుల యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా నీళ్ల రాజు, ఉపాధ్యక్షులుగా పెద్దగోని విష్ణు, కోశాధికారిగా వీరమల్ల జంగయ్య, సహాయ కార్యదర్శిగా పట్నం బాలకృష్ణ, ప్రచార కార్యదర్శిగా కొండ నవీన్, కార్యవర్గ సభ్యులుగా పాలకుర్ల శ్రీను, మారగొని స్వామి, ఐటిపాముల అంజయ్య, నీళ్ల శ్రీశైలం, బద్దం యాదయ్య, దూసరి నారాయణలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన ప్రతి గౌడ మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. గౌడ సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ పెద్దలు వీరమల్ల యాదయ్య నీళ్ళ గాలయ్య, బద్దం బాలరాజు, మాధగొని బాలరాజు, పల్లె రాములు, కొండ రవి, పాలకూర్ల స్వామి, రాపర్తి కరుణాకర్, కొండ సత్తయ్య, గునిగంటి బాలరాజ్, బండారు యాదయ్య, గునిగంటి రాజు, సురిగి శ్రీశైలం, పల్లె ఆనంద్, పెద్దగోని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కారు ఫల్టీ... మహిళ మృతి



**ప్రజాపక్షం/మోతె :** కారు ఫల్టీ కొట్టి మహిళ మృతి చెందిన సంఘటన బుధవారం మండల పరిధిలోని మామిళ్ళగూడెం వద్ద సూర్యాపేట ఖమ్మం జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం టిఎస్05 ఈఎస్ 0537 గల కారు హైదరాబాద్ నుండి ఖమ్మం వైపుకు వెళ్తున్న కారుకు అడ్డుగా కుక్క రావడంతో ఒక్కసారిగా సడన్ బ్రేక్ వేయడంతో కారు ఫల్టీ కొట్టి అన్నపర్తి రాణి (38) అక్కడికి అక్కడే మృతి చెందింది. మృతురాలి స్వంత గ్రామం తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం పోచవరం గ్రామస్తురాలు. భర్త సాయిరాం, ఇద్దరు పిల్లలకు తీవ్ర గాయాలు కాగా వారిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## యధావిధిగా ఉద్యోగవాణి

**ప్రజాపక్షం/యాదాద్రి :** గురువారం నిర్వహించే గ్రీవెన్స్, ఉద్యోగవాణి కార్యక్రమం యధాతధంగా ఉంటుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం నిర్వహించే గ్రీవెన్స్, ఉద్యోగవాణి కార్యక్రమం యధావిధిగా ఉంటుందని ప్రజలు, ఉద్యోగులు వారి యొక్క సమస్యల పై దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కావున జిల్లాలోని ప్రజలు కలెక్టరేట్‌కు వచ్చి ఫిర్యాదులు ఇవ్వవచ్చని అన్నారు.

## నిత్యన్నదానం అభినందనీయం



**ప్రజాపక్షం/కోదాడ:** మాలధారులకు దాతల సహకారంతో నిత్యన్నాదానం అభినందనీయమని కోదాడ మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రేస్ నాయకులు ఏర్నేని వెంకటరత్నంబాబు అన్నారు. బుధవారం కోదాడ పట్టణ హుజూర్‌నగర్‌రోడ్డులోని శ్రీఅయ్యప్పస్వామి దేవాలయంలో మాలధారులకు దాతలు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా దాతలు కుర్రి సీతారాములు జ్ఞాపకార్థం ధర్మపత్ని వెంకమ్మ రూ॥ 18,116లు, కొత్తూరి పూర్ణచందర్‌రావు ధర్మపత్ని రాధా రూ॥9,116లు అన్నదానానికి అందించారు. వీరిని ఆలయ కమీటి సభ్యులు శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుర్రి నాగరాజు, ధర్మపతి నిఖత్, కుమారుడు రుశ్రిత్‌రాయ్, గంధం పాండు, బాలేంద్ర, కిషోర్ నాగమణి, నాగేంద్రర్, సాయి భార్గవి, కుమారులు, మాలధారులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్‌బిసికి బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏం చేశారు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలుగుదేశం పార్టీజాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్ఎల్‌బీసీ అన్యాయం జరిగిందని తప్పుపట్టిన బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల ప్రభుత్వంలో ఎందుకు ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గాన్ని కొనసాగించలేదని తెలుగుదేశం పార్టీ నాయకుడు పోగుల సైదులు గౌడ్ ప్రశ్నించారు. అభివృద్ధి, సంక్షేమాల గురించి మాట్లాడకుండా రాజకీయ అవసరం కోసం చంద్రబాబు ప్రస్తావన తీసుకురావడం బీఆర్ఎస్ నాయకులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి వంకర బుద్ధికి నిదర్శనమన్నారు. బీఆర్ఎస్ నాయకులకు చేతకాక పదేపదే చంద్రబాబు ప్రస్తావన తీసుకురావడం ఎందుకని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణాను అభివృద్ధి చేసిందేమి లేదన్నారు. చంద్రబాబు ఉన్నతిని చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు చేసిన అభివృద్ధి గురించి మాట్లాడాలి కాని పదేపదే చంద్రబాబు ప్రస్తావన తీసుకొస్తే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

# కన్నుల పండువగా కార్తీక పౌర్ణమి వేడుకలు



**ప్రజాపక్షం/హాలియా:** కార్తీక పౌర్ణమి వేడుకలను ప్రజలు కన్నుల పండువగా జరుపుకున్నారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా హాలియాలోని పార్వతీ సమేత జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు.



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కార్తీక పౌర్ణమి సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర ఆలయంతో పాటు మండల పరిధిలో ఉన్న శివాలయాలు శివనామస్మరణతో బుధవారం మారుమోగాయి. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాయిని మాధవరెడ్డి, సెక్రటరీ నీల లక్ష్మయ్య, ఆలయ కమిటి సభ్యులు, పురోహితులు పాల గణపతి శర్మ, పాల సదాశివశర్మ, దేరం జయప్రకాష్‌శర్మ, ఘంటసాల శివప్రసాద్ వర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** కార్తీక మాసంలో ఎంతో పరమపవిత్రమైన కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు. హుజూర్‌నగర్ పట్టణంలో వెంచేసి ఉన్న శ్రీపార్వతీభీమ లింగేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక పౌర్ణమి దీపాలు వెలిగించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అత్యంత భక్తిశ్రద్ధలతో జ్వాలాతోరణము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి, అభివృద్ధి కమిటి సభ్యులు గజ్జి ప్రభాకర్, కీత మల్లిఖార్జున్ రావు, ఓరుగంటి నాగేశ్వరరావు, కోట సూర్యప్రకాషరావు, కంచర్ల అరవింద్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ (చివ్వెంల) :** కార్తీక



మాస పౌర్ణమి సందర్భంగా బుధవారం చివ్వెంల మండలంలోని ఉంద్రుగొండ శ్రీలక్ష్మి నృసింహ స్వామి వారి ఆలయంలో ఘనంగా శ్రీసుదర్శన సహిత లక్ష్మి నృసింహ హోమం నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు ఉదయం 6 గంటల నుండి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు కృష్ణకుమార్, మురళీకృష్ణ, డాక్టర్ రామయ్య, కృష్ణమోహన్, శంకరాచారి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/అర్వపల్లి :** కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో మహిళలు, వివిధ మాలాదారుల స్వాములు, భక్తులు ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీయోగానంద లక్ష్మి నృసింహ స్వామి శివాలయంలోనూ, కోడూరు గ్రామంలోని శ్రీశ్రీశ్రీ సీతారామ ఆంజనేయ స్వామి దేవస్థానంలో విశిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని కక్కిరేణి గ్రామం, తుమ్మలగూడెం, మాంద్ర గ్రామాల పరిధిలో ఉన్న అనంతరగిరి శ్రీపఠాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా సాముహిక సత్యనారాయణ స్వామి వ్రతం, శ్రీ పట్టాభి సీతారామస్వామి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అనంతరం మహాలక్ష్మీ అమ్మవారి కొలనులో కార్తీక దీపాలు వెలిగించారు. దాదాపు 500 మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యులు, మణి, యాట వెంకన్న, మాదూరి జమునకిషన్‌రావు, సామాజిక కార్యకర్త వేముల సైదులు, కొణతం కృష్ణారెడ్డి, ఆవుల సైదులు, జానయ్య, దంతూరి లింగయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం సంగెం గ్రామంలోనీ బీమలింగం వద్ద భీమలింగేశ్వర దేవస్థానంలోని శివయ్యను కార్తీక పౌర్ణమి సందర్భంగా భీమలింగేశ్వర స్వామి వద్దకు భక్తులు వేలాదిగా పోటెత్తారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు కీసర రాంరెడ్డి, కాసుల కృష్ణ, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల నరసింహ, పిఎసిఎస్



చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చండూరు:** నల్లగొండ జిల్లా చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామంలో ప్రసిద్ధ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుదవారం దేవాలయంలో కార్తీక దీపోత్సవము, సహస్ర దీపాలంకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు , చైర్మన్ గుండ్రెడ్డి రమ్య రామలింగారెడ్డి , మాజీ చైర్మన్ గజ్జల కృష్ణారెడ్డి,ఆలయ కార్యనిర్వహణ అధికారి అంబటి నాగిరెడ్డి , పరిశీలకురాలు బి. సుమతి , ఆలయ ధర్మకర్తలు కురుపాటి వెంకటమ్మ , బోయపల్లి రాములు , జిల్ల నర్సింహ్మా, కారువంగ నర్సింహ్మాశర్మ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:**మండలంలో ప్రసిద్ధ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీ పార్వతి జడలరామలింగేశ్వర స్వామి దేవస్థానం బుధవారం భక్తులతో కిట కిటలాడింది. కార్తీక మాసంలో ప్రముఖ్యత గల పౌర్ణమి తిథి కావడంతో భక్తులు అధిక సంఖ్యలో చెర్వుగట్టు దేవస్థానంకు చేరుకున్నారు. అదేవిధంగా భారీ భద్రత ఏర్పాట్లను సీఐ నాగరాజు సమక్షంలో ఎస్ఐ క్రాంతికుమార్ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :**భువనగిరి పట్టణంలోని స్థానిక పచ్చల కట్ట సోమేశ్వర ఆలయంలో కార్తీక పూర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం, ఆలయ కమిటీ చైర్మన్ కొల్లోరి రాజు, నాగరాజు, పంతులు కల్యా స్వాతి, నాగరాజు, దేవేందర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** మండల వ్యాప్తంగా అన్ని దేవాలయాలలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం భక్తి పారవశ్యంతో దీపాలను వెలిగించి పులకించిపోయారు భక్తులు. స్థానిక పట్టణంలోని శ్రీమార్కండేశ్వర స్వామి దేవాలయం, శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం, భక్తాంజనేయ స్వామి దేవాలయం, కనుముకుల శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయం, జూలూరు శ్రీవేణుగోపాల స్వామి ఆలయం ఇంద్రియాల శ్రీ రాజగోపాల స్వామి ఆలయం పెద్దగూడెంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం వంకమామిడిలో శ్రీ రామాలయం దేవాలయాలలో ప్రత్యేక పూజలు, యజ్ఞాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి పార్లమెంటరీ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి దంపతులు హాజరై జల దీపోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి కొలనులో దీపాలను వదిలారు.

**శివలింగానికి 518 దీపాలతో అలంకరణ**

**ప్రజాపక్షం/మోత్కూర్ :** కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని 518 దీపాలతో శివలింగం అలంకరణ మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని మంగళవారం ఆవుపేడతో తయారుచేసిన శివలింగానికి బుధవారం ఉదయం ఐదు గంటల 18 నిమిషాలకు 518 దీపాలతో 518 బిల్వపత్రాలతో శివలింగానికి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పార్నంది లక్ష్మణమూర్తి శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పద్మశాలి సంఘం చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య, పద్మశాలి సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గుండు ప్రసాద్, మెట్టు మంగేష్, దంపతులు పాదం కిరణ్ కుమార్, దంపతులు డాక్టర్ నామా నరసింగరావు, దంపతులు బలిజ శివ, బంధారపు శేఖర్ దంపతులు, బైరుయాక స్వామి దంపతులు, ముదిరాజ్ సంఘం నాయకులు సత్యనారాయణ తదితర భక్తులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** కార్తీక పౌర్ణమి ని పునస్కరించుకొని పట్టణంలోని శ్రీవారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో సుదర్శన హోమంను ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం నిర్వహించిన శ్రీ సుదర్శన హోమంలో ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్,రవీందర్ గుప్తా దంపతులు,రాధారపు రమేష్ దంపతులతో ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు, వేణులు సుదర్శన హోమమును వేదోచ్ఛరణాల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం పట్టణానికి చెందిన యాద వెంకన్న సునీత దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ ధర్మకర్తలు ఐతరాజు రమేష్,బిళ్లకంటి శ్రీకాంత్, భాశెట్టి శ్రీను,గర్రె వెంకన్న,మహిళా భక్తులు గట్టు లీల,గర్రె కళావతి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మోత్కూరు :** మున్సిపల్ కేంద్రంలో శ్రీ శ్రీ





భవాని రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి తమ కోరికలను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్ర గౌడ్, పట్టురి అంజయ్యా, బయ్యాని రాజు, గుండు శ్రీను, సురేష్ మందుల తదితరులు ఉన్నారు.

# అప్పుడు అలా చెప్పారు.. ఇప్పుడేం చెబుతారో..?

- ఈనెల 12న ఎంఎల్‌ఏ తెల్లంపై విచారణ
-కాంగ్రెస్‌లో చురుకుగా ఉన్నట్లు అధారాలు రెడీ
- ఉప ఎన్నిక అనివార్యం అంటున్న విశ్లేషకులు





**ప్రజాపక్షం/భద్రాచలం :** నేను పార్టీ మారలేదు. ప్రజా ప్రయోజనాలు, నియోజకవర్గాభివృద్ధి దృష్ట్యా ముందుకు సాగుతున్నా అంటూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన నోటీసుకు బిఆర్ఎస్ బి ఫామ్‌తో భద్రాచలం 119 నియోజకవర్గ ఎంఎల్‌ఏ గా గెలుపొందిన డా. తెల్లం వెంకట్రావు ఇచ్చిన వివరణ ఇది. అప్పుడైతే అలా చెప్పారు, అది అప్పటి మాట, కానీ ఈ నెల 12న స్పీకర్ ఎదుట విచారణకు హాజరు కానుండటంతో ఇప్పుడు ఏమి చెబుతారో అనే ఉత్కంఠ వాతావరణం నెలకొంది. బిఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎంఎల్‌ఏలు పార్టీ ఫిరాయింపుల నిరోదక చట్టం కింద అనర్హులుగా ప్రకటించాలని, దీనిపై స్పీకర్ మూడు మాసాల్లో నిర్ణయం తీసుకోవాలని ఈ ఏడాది జూలై 25న సుప్రీం కోర్టు తీర్పు వెలువరిచిన విషయం విధితమే. కాగా ఈ విషయంపై నేడు విచారణ జరగాల్సి ఉండగా, ఎంఎల్‌ఏ వరుస సంఖ్య ప్రకారం 12వ తేదికి వాయిదా పడినట్లు స్వయంగా ఎంఎల్‌ఏ డా. తెల్లం వెంకట్రావే చెప్పారు. కాగా స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంలో భద్రాచలం నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి హాజరై ఆశావాహుల నుండి దరఖాస్తులను సైతం స్వీకరించారు. దీంతో అప్పట్లో ఈ వ్యవహారం పత్రికలతో పాటు ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో హల్‌ఛల్ చేసింది. విద్యావంతుడైన వెంకట్రావు కావాలనే ఈ సమావేశానికి హాజరయ్యారా, లేక ప్రత్యర్థులు పన్నిన వలలో చిక్కుకున్నారా, ఏదైతే అదైందిలే అనే ఉద్దేశ్యంతో పాల్గొన్నారా అనే చర్చ నేటికీ సాగుతోంది. అంతే కాకుండాఈ మధ్య కాలంలో జరిగిన మంత్రి పొంగులేటి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసిన వేడుకల్లో పాల్గొన్నారు. పొంగులేటికి రాజకీయ శిష్యునిగా చెప్పుకునే తెల్లం అభిమానంతో హాజరయ్యారా, గురు భక్తి ప్రదర్శించుకునేందుకు ప్రయత్నించారా అనే ప్రశ్న కూడా తలెత్తింది. మరో ప్రక్క గత కొద్ది రోజుల క్రింత పినిపాక నియోజకవర్గంలోని మణుగూరులో బిఆర్ఎస్ కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తలు విధ్వసం సృష్టిస్తే ఓ బిఆర్ఎస్ ఎంఎల్‌ఏగా కనీసం పెదవివిప్పక పోవడం పట్ల పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



అంతిమంగా జరుగుతున్న పరిణామాలు, చోటు చేసుకుంటున్న సంఘటనలు పరిశీలిస్తే డా.తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ గూటి పక్షే అంటూ ప్రత్యర్థులు మాటల యుద్ధం కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎంఎల్‌ఏ తెల్లం వెంకట్రావు క్రీయాశీలకంగా ఉన్నట్లు పూర్తి ఆధారాలు ఉన్నాయంటూ బిఆర్ఎస్ శ్రేణులు కుండ బద్దలు కొట్టి చెబుతూనే ఆయన పార్టీ ఫిరాయింపు నిరోదక చట్టం క్రింద ఎంఎల్‌ఏను అనర్హునిగా ప్రకటించాలని, ఉదవికి రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ వీరవిధేయునిగా ఎంఎల్‌ఏ మెలుగుతున్న తీరు తెన్నులు, ఫొటో ఆధారాలతో బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ వద్ద ఫైల్ రెడీ అయ్యిందని భద్రాచలం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. పార్టీ ఫిరాయింపు వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎంఎల్‌ఏలుస్పీకర్ ముందు వారి వాదనను వినిపించాల్సి ఉంది. దీనిని రికార్డు చేసి స్పీకర్ కోర్టుకు సమర్పిస్తారు. అయితే కోర్టుకు కావాల్సింది పూర్తి సాక్షాధారాలని, కల్లబొల్లి మాటలు కాదని, భద్రాచలం నియోజకవర్గంలో ఎంఎల్‌ఏ డా.తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీకి వీర విధేయునిగా వ్యవహరిస్తూ ప్రత్యర్థులకు అవకాశం కల్పిస్తున్నారని, ఆయన వ్యవహార శైలిని చూస్తుంటే ఏమైనా పర్వాలేదు అన్నట్లుగా ఉందని, పూర్తి ఆధారాలతో వెంకట్రావు వ్యవహారం బట్టబయలైతే భద్రాచలం నియోజకవర్గంలో ఉప ఎన్నిక అనివార్యం అని విశ్లేషకులు భావిస్తున్నారు.

### ఉప ఎన్నిక జరిపించాలి : బిఆర్ఎస్ నాయకులు రావులపల్లి

బిఆర్ఎస్ పార్టీలో పోటీ చేసి ప్రజల నుండి ఓట్లు వేయించుకుని తీరా కాంగ్రెస్ పార్టీలో స్వార్థంతో చేరడం ముమ్మాటికీ తప్పే. ఎంఎల్‌ఏ తెల్లంను అనర్హునిగా ప్రకటించాలి, భద్రాచలం నియోజకవర్గంలో ఉప ఎన్నిక జరిపించాలని. ఓ పార్టీలో గెలిచి మరో పార్టీలోకి దూకే ఫిరాయింపు దారులకు ఇది ఓ గుణపాఠం కావాలి.

# 51.9 కేజీల గంజాయి పట్టివేత

- కారు, మోటార్ సైకిల్ సీజ్
- ముగ్గురిపై కేసు నమోదు, ఇద్దరు అరెస్ట్

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఒడిస్సా నుండి అక్రమంగా కేరళాకు తరలించుకు పోతున్న నిషేదిత గంజాయిని పట్టణంలోని కూనవరం క్రాస్ రోడ్ వద్ద పట్టుకున్నారు. బుధవారం అనుమానాస్పదంగా అతివేగంతో వస్తున్న కేఎల్ 08 బిఎక్స్ 4855 నెంబర్ గల కారును ఎక్సైజ్ అధికారులు ఆపి సోదాలు చేయగా కారు ఇంజన్ ఉండే ప్రదేశంలో గంజాయి ప్యాకెట్లు లభ్యమయ్యాయి. వాటిని స్వాదీనం చేసుకుని తూకం వేయగా 51.5 కేజీలు ఉన్నాయి. పట్టుబడ్డ గంజాయి విలువ రూ.26 లక్షల వరకు ఉంటుంది. గంజాయితో పాటు కారు, మోటార్ సైకిల్‌ను స్వాదీనం చేసుకున్నారు. ఇందులో భాగంగా కేరళాకు చెందిన జకారియా పర్యాల్, నసిర పూర్తియా వేట్టల్ ను అదుపులోనికి తీసుకుని అరెస్టు చేశారు. అదే విధంగా అరెస్టు అయిన



వారు ఇచ్చిన సమాచారం మేరకు సూర్యపేటకు చెందిన కందుల రవి అనే వ్యకిపై కూడా కేసునమోదు చేశారు. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవ్వాస్ ఖాసీం చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా గంజాయిని పట్టుకున్నట్లు ఖమ్మం అసిస్టెంట్ కమీషనర్ గణేష్ తెలిపారు.

# పత్తిపై ఆంక్షలు ఎత్తివేయాలి

**ప్రజాపక్షం/పాల్వంచ :** పత్తి పంటపై కేంద్ర ప్రభుత్వం విధించిన ఆంక్షలను తొలగించి పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి రైతాంగాన్ని బతికించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఎం. వెంకటేశ్వర్లు, కల్తి రాములమ్మలు డిమాండ్ చేశారు. పత్తిపై కేంద్ర ప్రభుత్వం విధించిన ఆంక్షలు తొలగించాలని ఈ నెల 10న, జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని రేగులగూడెం, చంద్రాలగూడెం గ్రామాలలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పండించిన పంటకు



గిట్టుబాటు ధరలేక పోవటంతో రైతులు నష్టాల భారిన పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. తుఫాను వలన నష్టపోయిన పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలన్నారు.పత్తి కొనుగోలు కోసం ఏర్పాటు చేసిన ప్రవేట్ కౌంటర్లను వెంటనే నిలిపి వేయాలన్నారు. సొసైటీలో తీసుకొన్న రైతు రుణ మాఫి చేయాలన్నారు. రైతాంగ సమస్యలను పరిష్కరించాలంటూ ఈ నెల 10న, జరిగే ధర్నాకు రైతులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజయ్య, నరసింహ, సుగుణ, మల్లేష్, రాములు, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పంటను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులు





**ప్రజాపక్షం/చంద్రుగొండ:** గత 20 సంవత్సరాల నుండి పోడు సాగు చేసుకుంటున్నా తమ పోడు భూముల్లో పత్తి పంటను మంగళవారం సాయంత్రం ఫారెస్ట్ అధికారులు ధ్వంసం చేశారని బాధితులు బుధవారం వాపోయారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని రాయికంపాడు బీట్ పరిధిలో పోడు భూముల్లో పత్తి పంటను ఫారెస్ట్ అధికారులు ధ్వంసం చేయటాన్ని నిరసిస్తూ పోడుదారులు పీకిన పత్తితో పోడుదారులైన గుగులోత్ వాలీ, తేజవత్ సరోజనల తమ నిరసన వ్యక్తం చేశారు. సుమారు ఐదు ఎకరాల్లో చేతికి వచ్చిన పంటను ధ్వంసం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్నామని ఇప్పుడు చేతికి వచ్చిన పంటను సుమారు 100 మంది ఫారెస్ట్ అధికారులు చెప్పలేదన్నారు. చేతికొచ్చిన పంటను ఎలా నాశనం చేస్తారని వారు ప్రశ్నించారు. నష్టపోయిన పంటకు నష్టపరిహారం ఇవ్వాలని పోడు రైతులు డిమాండ్ చేశారు.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన నిరుపేద విద్యార్థిని



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థిని ఎంబీబీఎస్ సీటు సాధించటంతో గ్రామస్తులు అభినందించారు. బుధవారం విద్యార్థిని ని ఘనంగా సన్మానించారు. నేలకొండపల్లి మండలం లోని రాయగూడెం గ్రామానికి చెందిన నెమలి వెంకటేశ్వర్లు రేణుక దంపతుల కుమార్తె నెమలి జ్యోత్స్న ప్రభుత్వ ఎంబీబీఎస్ సీటు ను సాధించింది. వ్యవసాయ కూలీ పనులు చేసుకుని జీవనం సాగించి, కూతురు ను కష్టపడి చదివించారు. వారి కష్టం ను వృధా కాకుండా సీటు సాధించింది. 1 నుంచి 4 వరకు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదివారు. 5 నుంచి 10 వరకు బెస్ట్ అవెయిల్ బెల్ ద్వారా ఖమ్మం లోని సెంట్ జోసెఫ్స్ స్కూల్ చదివారు. పదో తరగతి లో 10 కు 10 మార్కులు సాధించి ప్రగతి సాధించారు. మండలం లోని సింగారెడ్డిపాలెం గురుకుల బాలికల పాఠశాలలో ఇంటర్ మీడియట్ చదువు పూర్తి చేసి, 966 మార్కులుసాధించి ప్రతిభ చూపారు. నీట్ లో రాష్ట్ర 5వేల ర్యాంకు సాధించి, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీ లో సీటు సాధించింది. దీంతో గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు బుధవారం ఘనంగా సన్మానించారు. వైద్యాధికారిగా గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నంబూరి రామారావు, సూరేపల్లి రామారావు, సూరేపల్లి ప్రేమకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హోరాహోరీగా సాగుతున్న కబడ్డీ పోటీలు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** కార్తీక పౌర్ణమి సందర్భంగా నేలకొండపల్లి మండలంలోని రాజేశ్వరపురం లో జరుగుతున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. బుధవారం రెండో రోజున ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి ప్రారంభించారు. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులతో సందడిగా మారింది. పోటీలను తిలకించేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పలు జట్ల మధ్య పోటీ రసవత్తరంగా మారింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతీ ఏటా అనవాయితీగా గ్రామంలో గ్రామీణ క్రీడలను నిర్వహించటం జరుగుతుందని పేర్కొన్నారు. యువతలో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికితీసేందుకు పోటీలు ఉపయోగపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్రబోయిన నర్సయ్య, అడపాల రామారావు, మాజీ ఉప సర్పంచ్ చిట్యాల రమేష్, రెడ్డబోయిన నవీన్, ఇస్లావత్ బాలాజీ, యం. సుధీర్, పగిళ్ల ఆశోక్, వెంకన్న, ఎన్.బాబు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా పిఎస్ఆర్ ట్రస్టు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** పీఎస్ఆర్ ట్రస్టు పేదలకు అండగా నిలుస్తుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు అన్నారు. మండలం లోని వివిధ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన 32 కుటుంబాలకు రూ.10 వేల చొప్పున ట్రస్టు అర్థిక సహాయం ను అందించారు. బుధవారం మృతుల కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సహాయం ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మంత్రి శ్రీనివాసరెడ్డి ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఒక వైపు ప్రభుత్వం ద్వారా కోట్లాది రూపాయాలతో అభివృద్ధి పనులు చేస్తూ, మరో పక్క ట్రస్టు ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎందరో అభాగ్యులకు ట్రస్టు అండగా నిలుస్తూ ధైర్యం ను కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ లు వంగవీటి నాగేశ్వరరావు, పెంటమళ్ల పుల్లమ్మ, కుక్కల హనుమంతరావు, గోళ్ల శ్రీను, పాకనాటి కన్నారెడ్డి, గండు సైదులు,మరికంటి రమేష్, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ వందేళ్ల ఉత్సవాలకు శ్రమ జీవుల విరాళం



- శ్రామికుల ఎర్రజెండా మరింత ఎరుపెక్కిద్దాం
- అన్ని వర్గాల ప్రజలు శత వసంతోత్సవాల్లో భాగస్వాములు కావాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో సిపిఐ శత వసంతాల ముగింపు సందర్భంగా జరిగే బహిరంగ సభ, ఉత్సవాల జయప్రదం కోసం అన్ని వర్గాల నుండి సంపూర్ణ సహకారం అందుతోందని, ఉత్సవాల జయప్రధానికి తాము సైతం అంటూ పట్టణంలోని పెద్ద బజార్ హమాలీ వర్కర్స్ యూనియన్ సభ్యులు తమ శ్రమ ఫలితం నుంచి కూడబెట్టిన రూ.100,116లను బుధవారం కార్మిక అడ్డాలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా అందించారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ కార్మికులు, శ్రామికులు, కర్షకులు, పేద వర్గాల జెండా ఎర్రజెండా అని, వందేళ్లుగా ఎర్రజెండాను మోస్తూ తమ సమస్యల పరిష్కారం కోసం అలు పెరగని పోరాటాలు చేస్తున్నారని అన్నారు. శ్రామికుల ఎర్రజెండా మరింత ఎరుపెక్కించి బలమైన ఉద్యమాలు నిర్మించడం ద్వారా ప్రజా వ్యతిరేక పాలకుల మెడలు వంచాలని పిలుపునిచ్చారు. సిపిఐ వందేళ్ల ఉత్సవాల సందర్భంగా ఖమ్మంనగరంలో ఐదు లక్షల మందితో జరిగే బహిరంగ సభ, ఉత్సవాలను జయప్రదం చేసేందుకు సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు కదలాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, కార్యదర్శి గెద్దాడి నగేష్, మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ చారి, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, తరాల రాజు, నీలం మొగిలి, వెలిశాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

-వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్




ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ప్రభుత్వం విద్యార్థుల బోధనా రుసుములు, ఉపకార వేతనాల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మం నగరంలోని పిడిఎస్‌యు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి గోకినేపల్లి మస్తాన్, ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ, జార్జ్‌రెడ్డి పిడిఎస్‌యు కార్యదర్శి మందా సురేష్, ఏఐఎస్‌బి జిల్లా కార్యదర్శి జమ్మి అశోక్ లు మాట్లాడుతూ గత ఐదేండ్లుగా ఫీజు రీయంబర్స్‌మెంట్, ఉపకార వేతనాలను ప్రభుత్వం మంజూరు చేయలేదన్నారు. ప్రభుత్వం మారినా పాలన మాత్రం అలాగే ఉందని విద్యార్థుల పట్ల ప్రభుత్వం వివక్ష ప్రదర్శిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రీయంబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్ బకాయిలు రూ.10వేల కోట్లకు పైగా ఉండడంతో ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు పలుమార్లు నిరవధిక బంద్ నిర్వహించారని కానీ ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేదన్నారు. పేద విద్యార్థుల పట్ల ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందన్నారు. ఫీజు బకాయిలు విడుదల కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బిటెక్, డిగ్రీ కోర్సులు చదివే విద్యార్థులు ఫీజు రీయంబర్స్‌మెంట్స్ విడుదల కాకపోవడంతో ప్రైవేటు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని లేని పక్షంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు శివ, అజయ్, గాంధీ, వెంకటేష్, వంశీ, భాను, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన జాతిని చైతన్యం చేసిన గొప్ప నాయకుడు ధర్మ

-ఎర్ర జెండాను అడ్డుకోవాలని చూస్తే సహించేది లేదు
- ధర్మ విగ్రహ, స్థూపావిష్కరణ సభలో తమ్మినేని,జాన్‌వెస్లీ





ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : గిరిజన జాతిని అడుగడుగునా చైతన్య పరుస్తూ హక్కుల సాధన కోసం అనునిత్యం చైతన్య పరిచిన గొప్ప నాయకుడు గుగులోత్ ధర్మ అని సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. సుజాతనగర్ మండల పరిధిలోని మంగపేట గ్రామంలో గుగులోత్ ధర్మ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ, స్థూపావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీతో కలిసిన ఆయన మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం కడదాక ఎర్ర జెండాను పట్టుకుని క్రమశిక్షణకు మారుపేరుగా ధర్మ నడిచారని చెప్పారు. జాతి అభివృద్ధి కోసం అనునిత్యం వినూత్న పోరాటాలు నిర్వహించిన నిజమైన కమ్యూనిస్టు అన్నారు. కమ్యూనిస్టు అనే వాడు ఒక్కడున్నా నిజాయితీగా ఉండి, ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేస్తారని అన్నారు. సమాజంలో కమ్యూనిస్టులు అనగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తారని చెప్పారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ సమాజంలో కమ్యూనిస్టులు మాత్రమే అనగారిన వర్గాల వారి కోసం పనిచేస్తారని, గిరిజన, రైతు సంఘాలు పెట్టింది కేవలం కమ్యూనిస్టులు మాత్రమే అన్నారు. గిరిజనులు, బిసిలు, ఎస్సీలు, దళిత, వర్గాల వారి కోసం సంఘాలు, విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలను ఎర్రజెండానే పెట్టిందన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా మాట్లాడుతూ కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు ధర్మ ఆశయాల సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బందారు రవికుమార్, పి సోమయ్య, అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్, శ్రీరామ్ నాయక్, ఎం జ్యోతి, కౌసల్య రవికిరణ విజయభాయ్, జీవన్ బాబు, భీమారావు, బాబూరావు, వీరభద్రం, మూడ్ శోభన్, బానోత్ ధర్మానాయక్, అమర్ సింగ్, సత్యనారాయమ,నర్సారెడ్డి, అన్నవరపు సత్యనారాయణ, కె బ్రహ్మచారి, యలమంచలి రవికుమార్, వీర్ల రమేష్, చంద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మ్యూజియానికి యాత్రికుల తాకిడి



ప్రజాపక్షం/భద్రాచలం : కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని గిరిజన మ్యూజియానికి యాత్రికుల, సందర్శకుల తాకిడి పెరిగింది. దేవస్థానానికి వచ్చే భక్తులు తప్పని సరిగా గిరిజన మ్యూజియాన్ని సందర్శించి గిరిజన వంటకాలను ఆస్వాదిస్తున్నారు. ఆటో డ్రైవర్ల సహకారంతో భక్తులు పెద్ద ఎత్తున గిరిజన మ్యూజియానికి సందర్శిస్తున్నారు. ఈ సందర్భంగా సుదూర ప్రాంతాలకు చెందిన హైదరాబాద్, విజయవాడ ప్రాంతాల వారు గిరిజన మ్యూజియంలో ఉన్న పాతతరానికి చెందిన పనిముట్లు, చిత్రాలను చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులకు క్రీడా వస్తువులు, నావలు, రిమోట్ కంట్రోల్‌తో తిరిగే బోట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

## గ్రంథాలయం స్టడీ హాల్ ప్రారంభం



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : గోకులకృష్ణ సేవా సమితి భవన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయం స్టడీ హాల్‌ను డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం ప్రారంభించారు. ఖమ్మం నగరంలోని మధురానగర్‌లోని గోకుల కృష్ణ సేవా సమితి ట్రస్టు భవన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయం, స్టడీ హాల్, గెస్ట్ రూములు, డైనింగ్ హాల్‌ను ట్రస్ట్ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వెనకబడిన వర్గాల అభివృద్ధి కోసం ట్రస్టు ఆధ్వర్యంలో హాస్టల్‌తో పాటు గ్రంథాలయం, ఇంటర్‌నెట్, కంప్యూటర్ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. బిసి విద్యార్థులకు హాస్టల్ వసతిలో రాయితీ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. వారిని ఉన్నత స్థాయికి తీసుకు వచ్చేందుకు ట్రస్టు ఆధ్వర్యంలో కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. దీనికి సహకరిస్తున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ ఛైర్మన్ వీర్ల వరప్రసాద్ యాదవ్, సభ్యులు పాశం వెంకయ్య యాదవ్, తెలంగాణ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోటి లింగయ్య యాదవ్, గుమ్మ రోశయ్య యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బారీ మల్సూర్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు చిత్తారు ఇందుమతి, నాయకులు చిత్తారు శ్రీనివాసరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వజ్ఞ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక




ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో నిర్వహించిన కళా ఉత్సవ్‌లో అద్భుత ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ ఆర్‌వి నాగేంద్రకుమార్ తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన కళా ఉత్సవంలో భాగంగా తమ పాఠశాల విద్యార్థులు స్కిట్ విభాగంలో ప్రథమ స్థానం, వాయిద్య సంగీత విభాగంలో ద్వితీయ స్థానం, శాస్త్రీయ సనాతన విభాగంలో ద్వితీయ స్థానం, డ్రాయింగ్ పోటీలలో ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఈ సందర్భంగా డైరెక్టర్ నాగేంద్రకుమార్ అభినందించారు. జిల్లా స్థాయిలో అద్భుత ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లోని కళా నైపుణ్యాన్ని ప్రోత్సహించడంలో సర్వజ్ఞ పాఠశాల ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా విద్యార్థులు రాణించి పాఠశాలకు మరింత కీర్తిని తీసుకురావాలని ఆకాంక్షించారు.

## వైభవంగా జ్వాలాతోరణం



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : కార్తీక మాసాన్ని పురస్కరించుకుని జ్వాలా తోరణం కార్యక్రమాన్ని ఖమ్మం నగరంలోని పాండురంగాపురంలో గల శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శివాలయం ఎదుట యమ ద్వారాన్ని ఏర్పాటు చేసి గడ్డితో అలంకరించారు. గడ్డిపై నెయ్యి పోసి జ్వాలా తోరణాన్ని నిర్వహించారు. ఆ మంటల క్రింద నుంచి పరమేశ్వరున్ని పల్లకిలో మూడుసార్లు అటుఇటు ఊరేగించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో భక్తులు దీపాలు వెలిగించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు అంబడిపూడి రవికుమార్ శర్మ, కొవటం వేణుశర్మ, ఆలయ ఛైర్మన్ శీలం శ్రీను, చిలుమూరి కోటి, ప్రధాన కార్యదర్శి సామినేని గంగాధర్, కోశాధికారి రాజేష్, సహాయ కార్యదర్శి బోయిన సురేష్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శత వసంతాల వేడుకను జయప్రదం చేద్దాం



ప్రజాపక్షం/తల్లాడ : సిపిఐ శతవసంతాల వేడుకలను జయప్రదం చేద్దామని సిపిఐ యువనేత మద్దోజు శ్రావణ్‌కుమార్ పిలుపునిచ్చారు. తల్లాడ మండలం సిపిఐ మండల సమితి సమావేశం మండల కార్యదర్శి ఒర్సు రమేష్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈసందర్భంగా శ్రావణ్‌కుమార్ మాట్లాడుతు భారతదేశ చరిత్రలో సుదీర్ఘ కాలం ప్రజల పక్షాన సమరశీల పోరాటాలు చేసిన చరిత్ర భారతకమ్యూనిస్టుపార్టీకి మాత్రమే ఉందని అన్నారు. డిశంబర్ 6 న ఖమ్మంలో నిర్వహించబోయే శతవసంతాల వేడుకకు తల్లాడ మండలం నుంచి ప్రతికార్యకర్త కంకణ బద్దులై భారీసంఖ్యలో తరలి వెళ్లేందుకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. వందసంవత్సరాల్లో ఎర్రజెండా ఆధ్వర్యంలో చేసిన పోరాటాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు నల్లమోతు నరసింహారావు, సీనియర్ నాయకులు తమ్మర వెంటేశ్వర్లు, స్వర్ణ రాయప్ప, నాగమణి, అరవిద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ కార్యక్రమం



ప్రజాపక్షం/ఏన్కూరు : మండల పరిధిలోని తూతక్క లింగన్నపేట గ్రామంలో మంగళవారం రాత్రి ఘనంగా అయ్యప్ప పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన నామ వెంకటేశ్వర్లు కన్నె స్వామి కావడంతో తన ఇంటి వద్ద సొంత ఖర్చులతో పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్య ప్ప మండపం తో పాటు 18 మెట్లు అలంకరించారు. గురుస్వామి బండారు కేశవ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్పకు పూజలు నిర్వహించారు. గ్రామంలో అయ్యప్పల తో పాటు మండలంలో ఉన్నటువంటి ఏన్కూరు, బురద రాఘవాపురం తదితర గ్రామాల నుండి అయ్యప్పలు హాజరై పడిపూజ కార్యక్రమాన్ని తిలకించారు. అయ్యప్పలతోపాటు గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.